మరోసారి గెలిపించాలి



సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని వనికుంట గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గెలుపును ఆకాంక్షిస్తూ వైఎస్సార్ సీపీ యువనేత బొల్లా గిరిబాబు ఎన్నిక ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో వినుకొండ బ్రహ్మనాయుడు చేసిన అభివృద్ధిని వివరించారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడును, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. -ఈపూరు

జయహో జగనన్న



రాజన్న అన్నా- జగనన్న అన్నా ఆ ఊరివారం దరికీ వల్లమాలిన అభిమానం. అందునా వైఎస్సార్ సీపీ జెండా, దానిమధ్యలో ఉండే ఫ్యాను గుర్తు చూస్తే వారిలో ఓ నూతనోత్తేజం వచ్చేస్తుంది. మరీ ముఖ్యంగా తమ అభిమాన నేత బ్రహ్మన్న గెలుపు కోసం వారంతా ఇలా వైఎస్సార్ సీపీ జెండాలు పట్టుకుని ఎన్నికల పర్యటనకు కదలివచ్చిన ఘటన వినుకొండ శివార్లలోని ఓ గ్రామంలో మంగళవారం ఎదురుపడింది. -వినుకొండ(నూజెండ్ల)

తేనీరు తాగుతూ..



చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధి సమస్యల పరిష్కారమే తన అజెండా అని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావటం ఖాయమని వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి కావటి శివనాగమనోహర్‌నాయుడు చెప్పారు. గణపవరం గ్రామంలో మంగళవారం ఆయన పోలేరమ్మ తల్లి ఆలయ తిరునాళ్ళ మహోత్సవానికి హాజరయ్యారు. ప్రత్యేక పూజల అనంతరం మెయిన్ సెంటర్‌లోని టీస్టాల్ వద్ద ఆగి చాయ్ తాగుతూ స్థానికులతో మాట్లాడారు. -నాదెండ్ల

బొల్లా గెలుపు- అభివృద్ధికి మలుపు



సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గెలుపును కాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులు నూజెండ్ల మండలం జడ్డవారిపాలెం, పాత చెరుకొమ్ముపాలెం, రెడ్డికొత్తూరు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే బొల్లా వినుకొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని కరపత్రాల రూపంలో అందజేశారు. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌ను అఖండ గెలిపించాలని పిలుపునిచ్చారు. - వినుకొండ(నూజెండ్ల)

అక్కచెల్లెమ్మల ఆనందం



ఎన్నికల ప్రచారానికి వచ్చిన కావటి మనోహర నాయుడికి అభిమానంగా ఆహ్వానించారు రూరల్ పరిధిలోని వేలూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం పర్యటించిన ఆయనకు గ్రామస్తులు అపూర్వ స్వాగతంపలికారు. జగనన్న పథకాలతో తమ కుటుంబాలు ఎలా అభివృద్ధి చెందిందీ వివరిస్తూ వారంతా కావటితో కలసి ప్రచారంలో ముందుకు సాగారు. ఫ్యాను గుర్తుపై ఓటర్లు ఓటువేసి సంక్షేమ ప్రభుత్వానికి మరోమారు మద్దతు పలకాలని ఆయన కోరారు. -చిలకలూరిపేట

నిశిత పరిశీలన



సమస్యాత్మక గ్రామమైన అమీన్‌సాహెబ్ పాలెం గ్రామంలో పోలీసులు మంగళవారం రాత్రి కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించే వారిపట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. -నాదెండ్ల

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శావల్యాపురం: మండలంలోని అన్నీ గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖాధికారి జవ్వాజీ నటరాజ్ మంగళవారం తెలిపారు.

రొంపిచర్ల: మండలంలో అన్ని గ్రామాలలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఎఇ కె.రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో రొంపిచర్ల, బుచ్చిపాపన్నపాలెం, సుబ్బయ్యపాలెం, మర్రిచెట్టుపాలెం గ్రామాలలో గల విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న 33కెవి/11కెవి లైన్లలో అత్యవసర మరమ్మత్తుల నిమిత్తము విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. 3ఫేస్ విద్యుత్ బుధవారం తెల్లవారుజామున 12 గంటల నుండి ఉదయం 8గంటల వరకు ఇవ్వబడుతుందన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ స్థాయి ముస్లిం సదస్సు

చిలకలూరిపేట: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ముస్లిం సదస్సు పట్టణంలోని సీఆర్ కాలనీ సమీపంలో ఉన్న ఎస్ఎంఎస్ గార్డెన్స్ ముస్లిం షాదీఖానాలో బుధవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు పార్టీ మైనార్టీ విభాగం నాయకులు తెలిపారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు, కర్నూలు ఎమ్మెల్యే అబ్దుల్ హఫీజ్ ఖాన్, పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాషా తదితర ముఖ్య నేతలు పాల్గొంటారని తెలిపారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి ముస్లిం సదస్సుకు నియోజకవర్గం నుంచి ముస్లిం సోదరులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా మైదవోలు పోలేరమ్మ తిరునాళ్ల



యడ్లపాడు: మండలంలోని మైదవోలు గ్రామంలో గ్రామదేవత శ్రీపోలేరమ్మ తల్లి 41వ తిరునాళ్ల మహోత్సవం అధికారులు నిబంధనల నడుమ జరిగింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయాలకు సంబంధించిన వివాదాలు లేకుండా పరిమితంగా నిర్వహించుకోవాల్సిందిగా అధికారులు చెప్పారు. దీంతో గ్రామపెద్దలు, ప్రజలు సమిష్టిగా అమ్మవారి వార్షిక తిరునాళ్ల వేడుకల్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం ఆలయానికి విద్యుత్ దీపాలంకరణ గావించారు. భక్తులకు పలు రకాల ప్రసాదాలను పంపిణీ చేశారు. రాత్రికి భక్తుల భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

మద్యం దుకాణదారులు నిబంధనలు పాటించాలి



నాదెండ్ల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పల్నాడు జిల్లాలో ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గుంటూరు జోన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎస్‌వీవీఎన్ బాబ్జీ రావు, విజిలెన్స్ అసిస్టెంట్ కమిషనర్ రేణుక సాతులూరులోని పలు మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో నిబంధనల మేరకు మద్యం విక్రయాలు చేయాలన్నారు. నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

మభ్యపెట్టడం.. పబ్బం గడుపుకోవడం బాబు నైజం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు
- చిలకలూరిపేట మండలంలో విస్తృత ప్రచారం



ప్రచార రథం పై నుంచి మాట్లాడుతున్న కావటి మనోహర్ నాయుడు

చిలకలూరిపేట: ఎన్నికల సమయంలో అలవికాని హామీలను మేనిఫెస్టోలో చేర్చి..ప్రజల్ని మభ్యపెట్టి పబ్బం గడుపుకోవడం టీడీపీ నేత చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు విమర్శించారు. చిలకలూరిపేట మండలంలోని వేలూరు, కుక్కపల్లివారిపాలెం, గొట్టిపాడు, ఈవూరివారిపాలెం, నాగభైరువారిపాలెం గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం, రోడ్‌షో కార్యక్రమాల్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు కావటికి బ్రహ్మరథం పట్టారు. ప్రధాన కూడళ్లలో ఎన్నికల ప్రచార విజయరథంపై కావటి మాట్లాడారు. ఈ ఎన్నికలు క్లాస్‌వార్ కాదు క్యాష్‌వార్ అని పాదలకూరులో నిర్వహించిన సభలో టీడీపీ అధినేత చంద్రబాబు స్వయంగా వ్యాఖ్యానించారని గుర్తు చేశారు.

కాబట్టే ఎన్నారైలను, పారిశ్రామిక వేత్తలను ఆపార్టీ అభ్యర్థులుగా ఎన్నికల బరిలో దించారన్నారు. దీనికి తోడు పలుపార్టీలతో పొత్తులు పెట్టుకున్నారన్నారు. కానీ వ్యాపారవేత్తలు, ధనవంతులు ప్రజా ప్రతినిధులు కాలేరని, ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రజాభిమానాన్ని చురగొన్న వారే అస్థానానిన అధిరోహించగలరని చెప్పారు. సీఎం చేస్తున్న సంక్షేమ పథకాలను పప్పుబెల్లాలంటూ పంచుకుంటూ పోతే, రాష్ట్రం మరో శ్రీలంక కానుందని హేళన చేస్తున్న టీడీపీ కూటమి తిరిగి అవే సంక్షేమ పథకాలను తమ మేనిఫెస్టోలో చేర్చి కొనసాగిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వలంటీర్లను అడుగడుగున అవమాన పరిచి ఎన్నికల వచ్చాకా వారిని కొనసాగిస్తానని, వేతనం పెంచుతానంటూ చెప్పడం బాబూ అవకాశ వాదాన్ని బహిర్గతం చేస్తుందని విమర్శించారు. ఇన్ని అబద్దాలు చెప్పే బూటకపు కూటమికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ అధినేత షేక్ జాన్ సైదా జడ్పీటీసీ సభ్యురాలు కోడే సుధారాణి, మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా యామలయ్య, వేలూరు గ్రామ సర్పంచ్ బొంతా తిరుపతయ్య, నాయకులు దండా నాగేశ్వరరావు, పఠాన్ దౌలత్‌ఖాన్, నాగభూషణం, పల్లెపోగు చంటి, బొంతా గణేష్, నల్లపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కూటమిని ఓటుతో ఓడిస్తాం

వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి నూరుద్దీన్



మాట్లాడుతున్న నూరుద్దీన్

వినుకొండ(నూజెండ్ల): ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ నూరుద్దీన్ అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ వారసుడిగా జగన్ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు కూటమి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తారని, విభజించు పాలించు అంటున్న బీజేపీ సిద్ధాంతాను టీడీపీ కూటమి కూడా అమలు చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. కూటమికి ఓటు వేస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. చంద్రబాబు ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా ఉన్న నల్ల చట్టాలైన సీఏఏ, ఎన్ఆర్‌సి చట్టాలు బాగున్నాయని ప్రకటించడం దారుణమన్నారు. మైనార్టీ సోదరులు అందరూ ఆలోచించి కూటమిని ఓటు రూపంలో తరిమి కొట్టాలని పిలునిచ్చారు.

బొల్లాను, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్‌లను గెలిపిస్తాం

ముస్లిం వక్ఫ్ బోర్డు ఆస్తులను రక్షించడంలో స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చూపిన చొరవ మువలేనిదన్నారు. ముస్లిం వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించి వినుకొండలో 18 ఎకరాలు భూములను మరలా వారికి అప్పగించారని కొయాడారు. గతంలో టీడీపీ నాయకులు మసీదు మాన్య భూములు వందల ఎకరాలు అమ్ముకున్నారన్నారు. బొల్లాబ్రహ్మనాయుడు వినుకొండలో ముస్లింలకు షాదీ ఖానా, ఖబర్‌స్తాన్ అభివృద్ధి, ముస్లిం బాలికల గురుకుల పాఠశాల మంజూరుతోపాటు నేక విధాలుగా ముస్లింల అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, బొల్లాబ్రహ్మనాయుడులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జామియా మసీదు పెద్దలు మస్తాన్ వలి, కాలేషా, ఎస్‌కె. మస్తాన్‌వలి, హబీబుల్లా, కొత్వాల్ కరీముల్లా, కరీమ్‌సేట్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ హఫీస్ , గౌస్ బాషాలతోపాటు, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం



వినుకొండ (నూజండ్ల): అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలుస్తామని వినుకొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మ నాయుడు పేర్కొన్నారు. వినుకొండ రూరల్ విఠంరాజుపల్లి గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్ట పోయిన బాధిత కుటుంబాన్ని మంగళవారం ఆయన పరామర్శించారు. రానున్న రోజుల్లో ఇటువంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల వైఎస్సార్ సీపీ నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి, నిత్యావసర సామగ్రిని అందచేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నలుగురికి తీవ్ర గాయాలు

శావల్యాపురం: బైకు ఆటో రెండు వాహనాలు అతి వేగంతో ఢీకొన్న సంఘటనలో యువకుడు మృతి చెందగా నలుగురుకు తీవ్ర గాయాలైన ఘటన శావల్యాపురం మండలం కారుమంచి గ్రామం జంక్షన్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలు మేరకు మండలంలోని ముండ్రువారిపాలెం గ్రామం ఎస్సీ కాలనీకు చెందిన వారందరు వ్యవసాయ పనుల్లో భాగంగా బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం అడవిపాలెం గ్రామంలో మిరప కోతల పనులకు ఆటోలో వెళ్లారు. ఈక్రమంలో మిరప కోత పనులు ముగించుకొని మధ్యాహ్నం సమయంలో తమ స్వగ్రామం ముండ్రవారిపాలెం గ్రామం వస్తున్నారు. ఈక్రమంలో బొందిలి పాలెం గ్రామం ఎస్సీ కాలనీకు చెందిన రావినూతల అవినాష్, కమలకుంట కొండయ్య, గొల్లపూడి బాబులు బైకుపై కారుమంచి గ్రామానికి తమ వ్యక్తిగత పనులపై వస్తుండగా మార్గమధ్యంలో ప్రమాదవశాత్తు కారుమంచి జంక్షన్ వద్ద బైకు, ఆటోను అతి వేగంతో ఢీకొంది. ఈ ఘటనలో సంఘటన స్థలంలో ముండ్రు వారిపాలెం ఎస్సీ కాలనీ వాసీ దూపాటి ఎలీషా (15) మృతి చెందాడు. బైకుపై వస్తున్న రావినూతన అవినాష్‌కు కాలు విరిగి, బైకు పొలాల్లో పడిపోయింది. ఆటో డ్రైవరు అమృతపూడి మరియబాబు, మిర్చి కూలీ అంజమ్మలకు తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై చల్లా సురేష్ తన పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 అత్యవసర వాహనం ద్వారా వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా పోలేరమ్మ తల్లి ఆలయ తిరునాళ్ల



గణపవరం పోలేరమ్మ తల్లి ఆలయం వద్ద పూజల్లో పాల్గొన్న కావటి మనోహర్ నాయుడు


నాదెండ్ల: గణపవరం గ్రామంలో కొలువైయున్న గ్రామ దేవతల ఆలయమైన పోలేరమ్మతల్లి గుడి తిరునాళ్ళ మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. పోలేరమ్మ తల్లితో పాటూ అంకమ్మతల్లిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలు జరిపారు. భక్తులు తెల్లవారుజామునుంచే అమ్మవారిని దర్శించుకుని పొంగళ్లు పొంగించి నైవేద్యాలు సమర్పించారు. మధ్యాహ్నం అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం కావూరు గ్రామానికి చెందిన మహిళలతో కోలాట ప్రదర్శన నిర్వహించారు.

ప్రత్యేక పూజల్లో మనోహర్‌నాయుడు...

చిలకలూరిపేట వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆయన్ను శాలువాలతో సత్కరించారు. పోలేరమ్మ తల్లి, అంకమ్మతల్లి ఆలయాల వద్ద పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయనతో పాటూ మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్, కౌన్సిలర్లు షేక్ ఆదంవలి, తులం సుధాకర్, కాటా వెంకటేశ్వర్లు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

చేసిన సేవలే గుర్తింపునకు చిహ్నం

పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సన్మానించిన జిల్లా ఎస్పీ



ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ షేక్ సలాంను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ



హెడ్ కానిస్టేబుల్ బయ్యవరపు శంకరరావును సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ

నరసరావుపేట: పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగి కి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగానంతరం కూడా ఆ వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ పేర్కొన్నారు. పోలీసు శాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన నరసరావుపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ షేక్ సలాం, నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ బయ్యవరపు శంకరరావు పదవీ విరమణ పొందారు. వారికి మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో శాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో కుటుంబానికి దూరంగా ఉండి విధులు నిర్వహించారన్నారు. సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచి రివార్డులు అందుకోవటం అభినందనీయమన్నారు. వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

ఇష్టం లేని వివాహమే ఆత్మహత్యకు ఉసిగొల్పింది!

యడ్లపాడు: మండలంలోని బోయపాలెం విశ్వతేజ నూలుమిల్లులో పనిచేసే వలస కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న కేసు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన బులు బెహరా (29) సోమవారం మిల్లులోని తన క్వార్టర్ నందు సీలింగ్ ఫ్యాన్‌కు టవల్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. అయితే సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు మంగళవారం యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేశారు.

బులం బెహరాకు ఒడిశాలోనే గతేడాది ఓ యువతితో నిశ్చితార్థం అయింది. అయితే బెహరాకు ఆ పెళ్లి ఇష్టం లేదంటూ పదేపదే తల్లిదండ్రులకు చెబుతున్నాడని, తీరా పెళ్లి తేదీ ఖరారు కావడంతో తనతల్లితో వివాహం ఇష్టంలేదంటూ ఫోన్‌లో చెప్పి ఆత్మహత్య చేసుకున్నాడంటూ మృతుడి సోదరుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న యడ్లపాడు ఎస్ఐ జె శామ్యూల్ రాజీవ్‌కుమార్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వినుకొండను అన్నివిధాలా మరింత అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ నియోజకవర్గ అభివృద్ధిని చూసి ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, రానున్న రోజుల్లో అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చేస్తానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. వినుకొండ రూరల్ మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ఆయా గ్రామాల ప్రజలు అడుగడుగున ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి గ్రామాన్ని రానున్న రోజుల్లో వినుకొండ పురపాలక సంఘంలో కలుపుతామని స్థానికులకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో వినుకొండ నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేశామో ప్రజలు గమనించాలన్నారు. నాడు-నేడు నిధుల కింద పాఠశాలల అభివృద్ధి, గ్రామసచివాలయాల నిర్మాణంతో పాటు వందల కోట్ల సంక్షేమం పథకాల రూపంలో ప్రజలకు మేలు చేకూర్చినట్లు చెప్పారు. వినుకొండలో 100 పడకల ఆస్పత్రి నిర్మానం, హార్టీ కల్చర్, అగిరకల్చర్ కళాశాలల ఏర్పాటు, కూరగాయల మార్కెట్ నిర్మాణం, కొండపైన ఘాట్‌రోడ్డునిర్మాణం, స్టేడియం, వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్ల చెప్పారు. రానున్న రోజుల్లో మండలాన్ని తనదైన శైలిలో అభివృద్ధి చేస్తామన్నారు. పదేళ్ల ఎమ్మెల్యేగా ఉన్న జీవీ ఆంజనేయులు అభివృద్ధి పనులను అడ్డుకోవడం తప్ప ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కూటమి అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో ఓటుతో ఓడించి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. వినుకొండలో మరోసారి వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నరసరావుపేట ఎంపీగా అనిల్‌కుమార్‌యాదవ్‌ను, ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు. అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

జగనన్న పాలనపై నమ్మకంతో..



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లా

బొల్లాపల్లి: తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చక వైఎస్సార్ సీపీలోకి వలసలు పెరిగాయని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని రేమిడిచర్ల గ్రామ తెలుగుదేశం పార్టీని వీడి 30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే, బొల్లా, వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం, సమన్యాయం ఉంటుందని, పార్టీ కుటుంబ సభ్యులుగా భావిస్తామని అన్నారు. వైఎస్సార్ సీపీ పాలన జగనన్న పనితీరు నమ్మకంతో పార్టీలో మండలంలో భారీగా చేరికలు పెరుగుతున్నాయని అన్నారు. జగనన్న పాలనలో పార్టీల కతీతంగా, నిష్పక్షపాతంగా ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే గుర్తుచేశారు. పాలనలో నూతన ఒరవడితో పాటు పట్టణ, గ్రామ సచివాలయాలు, వలంటీర్లు ద్వారా నేరుగా పథకాలు అందజేశామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు అండగా నిలుద్దాం

బీసీ సంక్షేమ సంఘం నాయకుల మద్దతు



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు పృథ్వీరాజ్ తదితరులు

చిలకలూరిపేట: బీసీలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుద్దామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసు పృథ్వీరాజ్ చెప్పారు. పట్టణంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఎన్నికల్లో 48 అసెంబ్లీ స్థానాలు, 11 లోక్‌సభ సీట్లు బీసీలకు కేటాయించటం హర్షణీయమన్నారు. అంతేకాకుండా బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో పాటు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించింది ఒక్క వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రమేనని బీసీలు గుర్తించాలన్నారు. నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు మల్ల కోటి మాట్లాడుతూ నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్, చిలకలూరిపేట అసెంబ్లీ అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు గెలుపు కోసం అలుపెరుగని పోరాటం చేస్తామని చెప్పారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి ఆలా శివగోపి యాదవ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక తొలిసారి నరసరావుపేట లోక్‌సభ స్థానాన్ని బీసీలకు కేటాయించింది ఒక్క వైఎస్సార్ సీపీ మాత్రమేనని, ఆపార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత బీసీలందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు నన్నెబోయిన శ్రీనివాసరావు, చొప్పా వీరనారాయణ, ఎం.సత్యనారాయణ, ఎం.గుణ, షేక్ చిన మస్తాన్ పాల్గొన్నారు.

20 క్వార్టర్ల మద్యం స్వాధీనం

యడ్లపాడు: అక్రమ మద్యం ఉన్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని సంగంగోపాలపురం గ్రామానికి చెందిన ఎం దుర్గారావు వద్ద 20 క్వార్టర్స్ బాటిల్స్ ఉన్నట్లు సమాచారం అందటంతో బాటిల్స్‌ను స్వాధీనం చేసుకుని అతని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్ తెలిపారు.

క్లుప్తంగా

నేటి నుంచే పింఛన్ అందజేత

నరసరావుపేట: పురపాలక పరిధిలోని 11097 మంది సామాజిక భద్రతా పింఛన్‌దార్లకు ఒకటవ తేదీ నుంచి డీబీటీ విధానంతో పాటు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేయటం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ చింతా రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆధార్ లింకుతో కూడిన బ్యాంకు అకౌంట్ ఉన్న 8,187మంది పింఛన్‌దారులకు డీబీటీ ద్వారా నేరుగా వారి ఖాతాలకు పింఛన్ సొమ్ము జమ చేయబడుతుందన్నారు. దీనికి సంబంధించి వారి సెల్‌ఫోన్లకు మెసేజ్ వస్తుందన్నారు. మరో 2,910 మందికి సచివాలయ ఉద్యోగులు ఇళ్లకు వెళ్లి అందజేస్తారన్నారు. ఈ విషయం ప్రతి పింఛన్‌దారుకు తెలియచేయటం జరిగిందన్నారు. ఎవరూ సచివాలయం, బ్యాంకులకు వెళ్లి వాకబు చేయాల్సిన పనిలేదన్నారు. మే ఒకటవ తేదీ మేడే సందర్భంగా బ్యాంకులకు సెలవు అని, అందువల్ల రెండోతేదీన బ్యాంకులకు వెళ్లి ఖాతాల నుంచి సొమ్ము విత్‌డ్రా చేసుకోవచ్చునని సూచించారు.

నేడు మాస్టర్ మైండ్స్ ప్రతిభా పురస్కారాలు

నరసరావుపేట ఈస్ట్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మాస్టర్‌మైండ్స్ విద్యాసంస్థ యాజమాన్యం ఆధ్వర్యంలో మే 1వతేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల ఆడిటోరియంలో ప్రతిభా పురస్కారాలు అందచేయనున్నట్లు విద్యా సంస్థ అడ్మిన్ అడ్వయిజర్ మట్టుపల్లి మోహన్ మంగళవారం తెలిపారు. స్టేట్ సిలబస్‌లో 550కిపైగా మార్కులు సాధించిన విద్యార్థులు తమ గుర్తింపు కార్డు, మార్కుల ఇంటర్నెట్ కాపీ తీసుకొని రావాలని కోరారు. విద్యార్థులకు ప్రతిభా పురస్కారంతో పాటు నగదు బహుమతి అందిస్తామని తెలిపారు. విద్యార్థులు రిజిస్ట్రేషన్ కోసం 9248722218, 7995330102 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



రొంపిచర్ల: మండలంలో సమస్యాత్మక గ్రామాలైన సుబ్బయ్యపాలెం, తురుమెళ్ళ, అలవాల, అచ్చయ్యపాలెం గ్రామాలలో మంగళవారం తహసీల్దార్ ఉషారాణి, ఎస్ఐ కె.పి. రవీంద్రబాబు పర్యటించారు. ఆయా గ్రామాలలో గల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని అన్నారు. ఎన్నికల రోజున సమస్యాత్మక గ్రామాలలో 144వ సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు, గ్రామకార్యదర్శులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

ఘనంగా మైదవోలు పోలేరమ్మ తిరునాళ్ల

యడ్లపాడు: మండలంలోని మైదవోలు గ్రామంలో గ్రామదేవత శ్రీపోలేరమ్మ తల్లి 41వ తిరునాళ్ల మహోత్సవం అధికారులు నిబంధనల నడుమ జరిగింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయాలకు సంబంధించిన వివాదాలు లేకుండా పరిమితంగా నిర్వహించుకోవాల్సిందిగా అధికారులు చెప్పారు. దీంతో గ్రామపెద్దలు, ప్రజలు సమిష్టిగా అమ్మవారి వార్షిక తిరునాళ్ల వేడుకల్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం ఆలయానికి విద్యుత్ దీపాలంకరణ గావించారు. భక్తులకు పలు రకాల ప్రసాదాలను పంపిణీ చేశారు. రాత్రికి భక్తుల భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

మద్యం దుకాణదారులు నిబంధనలు పాటించాలి



నాదెండ్ల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పల్నాడు జిల్లాలో ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గుంటూరు జోన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎస్‌వీవీఎన్ బాబ్జీ రావు, విజిలెన్స్ అసిస్టెంట్ కమిషనర్ రేణుక సాతులూరులోని పలు మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో నిబంధనల మేరకు మద్యం విక్రయాలు చేయాలన్నారు. నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

20 క్వార్టర్ల మద్యం స్వాధీనం

యడ్లపాడు: అక్రమ మద్యం ఉన్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని సంగంగోపాలపురం గ్రామానికి చెందిన ఎం దుర్గారావు వద్ద 20 క్వార్టర్స్ బాటిల్స్ ఉన్నట్లు సమాచారం అందటంతో బాటిల్స్‌ను స్వాధీనం చేసుకుని అతని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ శామ్యూల్ రాజీవ్‌కుమార్ తెలిపారు.

● నకిలీ మడతలు తీయండి



ఎన్నికల్లో ఓటు వేయమంటూ వచ్చే నకిలీ నేతల మడతల బయటపెట్టి అభివృద్ధి-సంక్షేమ పాలన అందించే జగనన్నకు పట్టం కట్టాలి.. నగరాభివృద్ధికి పాటుపడ్డ నేతను తిరిగి ఎన్నుకోవాలి.. సరేనా.. అంటూ పట్టణంలోని ఏనుగుల బజారు ఎన్నికల ప్రచారంలో ఇస్త్రీబండి నిర్వాహకుడికి సూచనలు చేశారు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి.

–నరసరావుపేట

● పెద్దలకు చెప్పు తల్లీ.. !



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏనుగుల బజారుకు వచ్చిన డాక్టర్ గోపిరెడ్డికి రహదారి పక్కన అల్పాహారాలు అమ్ముతూ ఓ బాలిక కనిపించింది. వివరాలు కనుక్కుని మన పార్టీ వైఎస్సార్ సీపీ – మనది ఎన్నికల గుర్తు ఫ్యాను అని గుర్తుచేశారు. ఆ విషయాన్ని ఇంట్లో పెద్దలకు చెప్పమంటూ ప్రచార కరపత్రం అందించి ముందుకు సాగారు.

–నరసరావుపేట

● డాక్టర్ గారు.. మీవెంటే మేము



29వ వార్డులో ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. స్థానికులంతా ఒక్కటై ఆయనకు పూలమాలలు, మంగళహారతులతో స్వాగతించారు. ఒకరికొకరు ఆయనకు తోడై ప్రచారంలో పాల్గొన్నారు. జగనన్న నవరత్న పథకాలు, అవి సాధించిన ఫలితాలను వారంతా వివరిస్తూ ముందుకు సాగారు.

–నరసరావుపేట

● నేను చేసింది ఇది...



జగనన్న ఐదేళ్ల పాలనలో పట్టణంలో ఏమేం చేశానో అందరికీ తెలుసు. పార్టీ రానున్న ఐదేళ్లలో ఏమేమి చేయనున్నదో చెప్పేసింది. మంచి నాయకుడిని ఎన్నుకుంటేనే అందరి భవిష్యత్ బాగుంటుంది. వైఎస్సార్ సీపీ పాలనలో ఇప్పటి వరకు కొనసాగుతున్న పథకాలు తిరిగి మళ్లీ అందరికీ చేరువ అవుతాయి అంటూ కరపత్రం అందించి మరీ గుర్తు చేశారు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి.

–నరసరావుపేట

● భవిష్యత్‌కు భరోసా



జగనన్న పగ్గాలు చేపడితేనే బడుగుల జీవితాలు బాగుపడతాయి. పేదల కష్టాలు తీరాలంటే ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపడితేనే. శ్రమజీవుల కష్టాన్ని గుర్తించిన వారు కాబట్టే వారికోసం ఎన్నో పథకాలు రూపొందించి వారి ముంగిటకు చేర్చారు జగనన్న అంటూ 29వ వార్డులోని ఓ షాపింగ్ మాల్ సిబ్బందికి సూచించారు డాక్టర్ గోపిరెడ్డి.

–నరసరావుపేట

హారతులు పట్టి - ప్రచారానికి జైకొట్టి

వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డికి మహిళల అపూర్వ స్పందన



12వ వార్డు ఎన్నికల ప్రచారంలో ఓ మహిళకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రజలు అందరూ చాలా సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం, మంగళవారం పట్టణంలోని 12, 29 వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. బ్యాంకు కాలనీ, విద్యానగర్, బాపనయ్య నగర్, ఏనుగుల బజారు, కోట సెంటర్ చుట్టుప్రక్కల ప్రచారం నిర్వహించారు. పలుచోట్ల మహిళలు హారతులు పట్టారు. ఇంటింటికీ తిరుగుతూ గత ఐదేళ్ల కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమం గురించి ముద్రించిన కరపత్రాన్ని ఓటర్లకు అందజేసి తనకు మద్దతు తెలియచేయాల్సిందిగా కోరారు. మార్గంలో ఇస్త్రీ బండ్లు, టిఫిన్ బండ్ల నిర్వాహకులు, దుకాణాల వ్యాపారులను ప్రత్యేకంగా పలుకరించి వారి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతీ కుటుంబానికి అందుతున్నాయన్నారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వమే ఓటర్లతో అనుబంధం పెట్టుకుందన్నారు. తాగునీరు సరిగాలేని ప్రాంతాల్లో ఇంటింటికీ కుళాయిలు ఇచ్చామని, పట్టణ శివారు ప్రాంతాలను విలీనం చేశామని, రోడ్లు వేసి మౌలిక వసతులు కల్పించామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని చంద్రబాబు బచ్చా అని పిలుస్తున్నాడని, 14 ఏళ్లు సీఎంగా చేసిన అతనికి చెప్పుకునేందుకు ఒక్క పథకం కూడా లేదన్నారు. బాగా పరిపాలించాడని ప్రజలు ఎప్పుడూ భావించలేదన్నారు. ఒక ఈవెంట్ ఆర్గనైజర్‌గా, కంపెనీ సీఇవోగా వ్యవహరించాడన్నారు. పేదలపట్ల సీఎం జగన్ చూపిస్తున్న ప్రేమ, ఆదరణ శాశ్వతంగా నిల్చిపోతాయన్నారు. ఎన్నికల ప్రచారంలో వేలాదిగా పాల్గొంటున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. పోటీచేస్తున్న తనతో పాటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఖచ్చితంగా తాము అధికారంలోకి వస్తామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథార్టీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, మాజీ కౌన్సిలర్లు షేక్ రెహమాన్, కారుమంచి మీరావలి, నాయకులు భూమిరెడ్డి కొండారెడ్డి, బత్తుల విష్ణు, వి.సాంబశివరావు, కొత్తూరి కిశోర్‌బాబు, మిట్టపల్లి చంద్రశేఖర్, వంకా శ్రీనివాసరెడ్డి, ప్రవల్లికా సత్యం, చేగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆదరించండి



దొండపాడులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ రాజనందరెడ్డి, డాక్టర్ క్రాంతి కుమార్‌రెడ్డి

నరసరావుపేట రూరల్: ప్రతీ కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని పట్టణ వైద్యుల బృందం కోరారు. మండలంలోని దొండపాడులో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్‌లకు మద్దతుగా పట్టణ వైద్యులు డాక్టర్ పేరం రాజనందరెడ్డి, డాక్టర్ నవులూరి క్రాంతి కుమార్ రెడ్డి, డాక్టర్ ముగ్గా వివేకానందరెడ్డిలు ప్రచారం నిర్వహించారు. 58 నెలల కాలంలో సీఎం జగనన్న చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి ప్రతి గడపకు అందిందన్నారు. కరోనా కష్టకాలంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు ఎలా అండగా నిలబడిందో ప్రజలు ఒక్కసారి గుర్తు చేసుకోవాలని కోరారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మంచి జరిగితేనే ఓటు వేయాలని కోరిన దమ్మున్న నాయకుడు జగనన్న అని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీ నవులూరి వెంకటేశ్వర రెడ్డి, ఉప సర్పంచ్ చిమటా నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొలిసారిగా 72 ఏళ్ల వ్యక్తికి ఫేస్‌మేకర్

డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్‌లో విజయవంతంగా శస్త్రచికిత్స



విలేకర్ల సమావేశంలో డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ కోట శబరిగిరీష్

నరసరావుపేట: పల్నాడు జిల్లాలో తొలిసారిగా గుండెకు సంబంధించిన పేస్‌మేకర్ అనే మిషను పేషెంట్ గుండెలో అమర్చడం జరిగిందని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ అధినేత డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. తమ హాస్పిటల్‌లో పనిచేసే ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ కోట శబరి గిరీష్ ఆధ్వర్యంలో గుండెకు సంబంధించిన అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారన్నారు. మంగళవారం హాస్పిటల్ ఆవరణలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. 72 ఏళ్ల శ్రీనివాస్ అనే వ్యక్తికి ఎల్‌బీబీ ఫేస్‌మేకర్ విజయవంతంగా గుండెకు అమర్చడం జరిగిందన్నారు. దీనివలన గుండె పనితం పెరిగి సుమారు 15 ఏళ్ల వరకు పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా గుండెకు సంబంధించిన అన్ని జబ్బులు యాంజియోగ్రామ్, యాంజియో ప్లాస్టి లాంటి అత్యాధునిక వైద్య సదుపాయాలు కార్పొరేట్‌స్థాయి వైద్యంను పల్నాడు జిల్లాకి తీసుకువచ్చి ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడమని తెలియజేశారు. ఈ అత్యాధునిక వైద్య సదుపాయాలు పల్నాడు, పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైభవంగా పోలేరమ్మ తల్లి ఆలయ తిరునాళ్ల



గణపవరం పోలేరమ్మ తల్లి ఆలయం వద్ద పూజల్లో పాల్గొన్న కావటి మనోహర్ నాయుడు

నాదెండ్ల: గణపవరం గ్రామంలో కొలువైయున్న గ్రామ దేవతల ఆలయమైన పోలేరమ్మతల్లి గుడి తిరునాళ్ళ మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. పోలేరమ్మ తల్లితో పాటూ అంకమ్మతల్లిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలు జరిపారు. భక్తులు తెల్లవారుజామునుంచే అమ్మవారిని దర్శించుకుని పొంగళ్లు పొంగించి నైవేద్యాలు సమర్పించారు. మధ్యాహ్నం అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం కావూరు గ్రామానికి చెందిన మహిళలతో కోలాట ప్రదర్శన నిర్వహించారు.

ప్రత్యేక పూజల్లో మనోహర్‌నాయుడు...

చిలకలూరిపేట వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్‌నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆయన్ను శాలువాలతో సత్కరించారు. పోలేరమ్మ తల్లి, అంకమ్మతల్లి ఆలయాల వద్ద పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయనతో పాటూ మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్, కౌన్సిలర్లు షేక్ ఆదంవలి, తులం సుధాకర్, కాటా వెంకటేశ్వర్లు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

చేసిన సేవలే గుర్తింపునకు చిహ్నం

పదవీ విరమణ పొందిన ఇరువురు పోలీసు ఉద్యోగులను సన్మానించిన జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీలు



ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ షేక్ సలాంను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ



హెడ్ కానిస్టేబుల్ బయ్యవరపు శంకరరావును సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ

నరసరావుపేట: పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగానంతరం కూడా ఆ వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ పేర్కొన్నారు. పోలీసు శాఖలో విశేష సేవలు అందించి పదవీ విరమణ పొందిన నరసరావుపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ షేక్ సలాం, నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ బయ్యవరపు శంకరరావు పదవీ విరమణ పొందారు. వారికి మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో కుటుంబానికి దూరంగా ఉండి విధులు నిర్వహించారన్నారు. సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచి రివార్డులు అందుకోవటం అభినందనీయమన్నారు. వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

భవిష్యత్‌లో వారికి ఏ సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదనపు ఎస్పీ అడ్మిన్ ఆర్ రాఘవేంద్ర, ఏఆర్ అదనపు ఎస్పీ రామచంద్ర రాజు, ఏఆర్ డీఎస్పీ జీఎం గాంధీ, ఎస్బీ సీఐ ప్రభాకర్, ఏవో రామారావు, ఎంటీ ఆర్ఐ కృష్ణ, వెల్ఫేర్ ఆర్ఐ గోపీనాథ్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాణిక్యాల రావు, అలాగే సన్మాన గ్రహీతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శావల్యాపురం: మండలంలోని అన్నీ గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్న 2 గంటల వరకు విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖాధికారి జవ్వాజీ నటరాజ్ మంగళవారం తెలిపారు.

రొంపిచర్ల: మండలంలో అన్ని గ్రామాలలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఎఇ కె.రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో రొంపిచర్ల, బుచ్చిపాపన్నపాలెం, సుబ్బయ్యపాలెం, మర్రిచెట్టుపాలెం గ్రామాలలో గల విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న 33కెవి/11కెవి లైన్లలో అత్యవసర మరమ్మత్తుల నిమిత్తము విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. మండలంలో అన్ని గ్రామా లలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. 3ఫేస్ విద్యుత్ బుధవారం తెల్లవారుజామున 12 గంటల నుండి ఉదయం 8గంటల వరకు ఇవ్వబడుతుందన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ స్థాయి ముస్లిం సదస్సు

చిలకలూరిపేట: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ముస్లిం సదస్సు పట్టణంలోని సీఆర్ కాలనీ సమీపంలో ఉన్న ఎస్ఎంఎస్ గార్డెన్స్ ముస్లిం షాదీఖానాలో బుధవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు పార్టీ మైనార్టీ విభాగం నాయకులు తెలిపారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు, కర్నూలు ఎమ్మెల్యే అబ్దుల్ హఫీజ్ ఖాన్, పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాష తదితర ముఖ్యనేతలు పాల్గొంటారని తెలిపారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి ముస్లిం సదస్సుకు నియోజకవర్గం నుంచి ముస్లిం సోదరులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

చంద్రబాబు కూటమిని ఓటుతో ఓడిస్తాం

వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి నూరుద్దీన్



మాట్లాడుతున్న నూరుద్దీన్

వినుకొండ(నూజెండ్ల): ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని వైఎస్సార్ సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ నూరుద్దీన్ అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ వారసుడిగా జగన్ ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు కూటమి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తారని, విభజించు పాలించు అంటున్న బీజేపీ సిద్ధాంతాను టీడీపీ కూటమి కూడా అమలు చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. కూటమికి ఓటు వేస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. చంద్రబాబు ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా ఉన్న నల్లచట్టాలైన సీఏఏ, ఎన్ఆర్సి చట్టాలు బాగున్నాయని ప్రకటించడం దారుణమన్నారు. మైనార్టీ సోద రులు అందరూ ఆలోచించి కూటమిని ఓటు రూపంలో తరిమి కొట్టాలని పిలునిచ్చారు.

బొల్లాను, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్‌లను గెలిపిస్తాం

ముస్లిం వక్ఫ్ బోర్డు ఆస్తులను రక్షించడంలో స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చూపిన చొరవ మువలేనిదన్నారు. ముస్లిం వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించి వినుకొండలో 18 ఎకరాలు భూములను మరలా వారికి అప్పగించారని కొయాడారు. గతంలో టీడీపీ నాయకులు మసీదు మాన్య భూములు వందల ఎకరాలు అమ్ముకున్నారన్నారు. బొల్లాబ్రహ్మనాయుడు వినుకొండలో ముస్లింలకు షాదీ ఖానా, ఖబర్‌స్తాన్ అభివృద్ధి, ముస్లిం బాలికల గురుకుల పాఠశాల మంజూరుతోపాటు నేక విధాలుగా ముస్లింల అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, బొల్లాబ్రహ్మనాయుడులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జామియా మసీదు పెద్దలు మస్తాన్ వలి, కాలేషా, ఎస్‌కె. మస్తాన్ వలి, హబీబుల్లా, కొత్వాల్ కరీముల్లా, కరీమ్‌సేట్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ హఫీజ్ , గౌస్ బాషాలతోపాటు, ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం



వినుకొండ (నూజండ్ల): అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలుస్తామని వినుకొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు పేర్కొన్నారు. వినుకొండ రూరల్ విఠంరాజుపల్లి గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్ట పోయిన బాధిత కుటుంబాన్ని మంగళవారం ఆయన పరామర్శించారు. రాను న్న రోజుల్లో ఇటువంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల వైఎస్సార్ సీపీ నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి, నిత్యావసర సామగ్రిని అందచేశారు.

ఇష్టం లేని వివాహమే ఆత్మహత్యకు ఉసిగొల్పింది!

యడ్లపాడు: మండలంలోని బోయపాలెం విశ్వతేజ నూలుమిల్లులో పని చేసే వలస కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న కేసు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన బులు బెహరా (29) సోమవారం మిల్లులోని తన క్వార్టర్ నందు సీలింగ్ ఫ్యాన్‌కు టవల్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. అయితే సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు మంగళవారం యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌కు చేరుకోని ఫిర్యాదు చేశారు.

బులం బెహరాకు ఒడిశాలోనే గతేడాది ఓ యువతితో నిశ్చితార్థం అయింది. అయితే బెహరాకు ఆ పెళ్లి ఇష్టం లేదంటూ పదేపదే తల్లిదండ్రులకు చెబుతున్నాడని, తీరా పెళ్లి తేదీ ఖరారు కావడంతో తనతల్లితో వివాహం ఇష్టంలేదంటూ ఫోన్‌లో చెప్పి ఆత్మహత్య చేసుకున్నాడంటూ మృతుడి సోదరుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న యడ్లపాడు ఎస్ఐ జె శామ్యూల్ రాజీవ్‌కుమార్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నలుగురికి తీవ్ర గాయాలు

శావల్యాపురం: బైకు ఆటో రెండు వాహనాలు అతి వేగంతో ఢీకొన్న సంఘటనలో యువకుడు మృతి చెందగా నలుగురుకు తీవ్ర గాయాలైన ఘటన శావల్యాపురం మండలం కారుమంచి గ్రామం జంక్షన్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలు మేరకు మండలంలోని ముండ్రువారిపాలెం గ్రామం ఎస్సీ కాలనీకు చెందిన వారందరూ వ్యవసాయ పనుల్లో భాగంగా బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఆడవిపాలెం గ్రామంలో మిరప కోతల పనులకు ఆటోలో వెళ్లారు. ఈక్రమంలో మిరప కోత పనులు ముగించుకొని మధ్యా హ్నం సమయంలో తమ స్వగ్రామం ముండ్రవారిపాలెం గ్రామం వస్తున్నారు. ఈక్రమంలో బొందిలిపాలెం గ్రామం ఎస్సీ కాలనీకు చెందిన రావినూతల అవినాష్, కమలకుంట కొండయ్య, గొల్లపూడి బాబులు బైకుపై కారుమంచి గ్రామానికి తమ వ్యక్తిగత పనులపై వస్తుండగా మార్గ మధ్యంలో ప్రమాదవశాత్తు కారుమంచి జంక్షన్ వద్ద బైకు, ఆటోను అతి వేగంతో ఢీకొంది. ఈ ఘటనలో సంఘటన స్థలంలో ముండ్రు వారిపాలెం ఎస్సీ కాలనీ వాసీ దూపాటి ఎలీషా (15) మృతి చెందాడు. బైకుపై వస్తున్న రావినూతన అవినాష్‌కు కాలు విరిగి, బైకు పొలాల్లో పడిపోయింది. ఆటో డ్రైవరు అమృతపూడి మరియబాబు, మిర్చి కూలీ అంజమ్మలకు తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్సై చల్లా సురేష్ తన పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 అత్యవసర వాహనం ద్వారా వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.